వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

జగిత్యాల: లక్ష్మీనరసింహస్వామి కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు


కథలాపూర్: తాండ్రియాలలో కల్యాణాన్ని తిలకిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ ఎంపీ వినోద్‌కుమార్
- పాల్గొన్న భక్తులు

జగిత్యాల, ఫిబ్రవరి 24 : జిల్లా కేంద్రం లోని వాణీనగర్, పురాణిపేటలోని నరసింహ స్వామి ఆలయాల్లో మాఘ పౌర్ణమి సంద ర్భంగా శనివారం నరసింహస్వామి కల్యాణో త్సవం ఘనంగా నిర్వహించారు. వేద పండితుడు పూర్ణచందర్ ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించగా భక్తులు తిలకించారు. ఈ సంద ర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ దేవాలయ అభివృద్ధికి రూ.లక్ష అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

సారంగాపూర్, ఫిబ్రవరి 24: బీర్‌పూర్ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగం గా శనివారం చందన, డోల, తెప్పోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఉగ్రనర్సింహస్వా మిని శాంతపర్చడానికి సంవత్సరంలో ఒక రోజు గంధంతో అలంకరించి, కోనేటిలో డోలోత్సవం, తెప్పోత్సవాన్ని నిర్వహిస్తామని అర్చకులు వెల్లడించారు. కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ నాయకుడు నర్సింగరావు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ రమేశ్, ఆలయ చైర్మన్ సామ్రాట్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

మారుతీనగర్, ఫిబ్రవరి 24 : మెట్‌పల్లి పట్టణంలోని బోయవాడలో శ్రీ లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభ మయ్యాయి. సత్యనారాయణ స్వామి కథల్లో దంపతులు, భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేకపూజలు చేపట్టారు.

వెల్గటూర్, ఫిబ్రవరి 24 : మాఘ పౌర్ణమి సందర్భంగా కిషన్‌రావుపేట నాగపల్లి లక్ష్మీనర సింహస్వామి ఆలయం చుట్టూ భక్తులు స్వామివారిని పల్లకీలో ఉంచి గిరి ప్రదక్షిణ చేశారు. ఎండ్ల సూజాత-తిరుపతి దంపతులు అన్నదానం చేశారు. ముత్తునూర్‌కు చెందిన భజన బృందం భజన చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ అజయ్, కోశాధికారి వెంకటేశ్, సభ్యులు సురేశ్, రమేశ్, ధర్మకర్తలు గజేందర్ రావు, రాంచందర్‌రావు పాల్గొన్నారు.

సారంగాపూర్: చందనంతో స్వామివారు

పెగడపల్లి, ఫిబ్రవరి 24: లింగాపూర్ లక్ష్మీ నర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి రథోత్సవం కనుల పండువగా జరిగింది. బ్రహ్మోత్సవాలు ముగి శాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

కథలాపూర్, ఫిబ్రవరి 24 : తాండ్రియాల శ్రీవేంకటేశ్వరస్వామి , కలికోట, పోతారం శ్రీలక్ష్మీనృసింహస్వామి ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. స్వామివారి కల్యాణాన్ని నిర్వహించగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ బాపురెడ్డి, ఎంపీపీ రేవతి, జడ్పీ టీసీ భూమయ్య, వైస్ ఎంపీపీ కిరణ్‌రావు, ఎంపీటీసీలు శిరిష, ఆంజనేయులు, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్, ఫిబ్రవరి 24: వెంకట్రావుపేట, గొర్రెపల్లి, పాతదాంరాజ్‌పల్లి లక్ష్మీనరసింహ స్వామి ఆలయాల్లో ఉత్సవాలు నిర్వహిం చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

మల్యాల, ఫిబ్రవరి 24 : మానాల లక్ష్మీన రసింహస్వామి ఆలయంలో రథోత్సవం నిర్వ హించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి, ఫిబ్రవరి 24 : భీమారం మండలం ఒడ్డాడులో లక్ష్మీనరసింహస్వామి కల్యాణం కనుల పండువగా జరిగింది. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జడ్పీ ఉపాధ్యక్షుడు హరిచరణ్‌రావు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు నరేశ్‌రెడ్డి కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, మాజీ సర్పం చులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి: సమ్మక్కసారలమ్మ గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

వనంలోకి 'గిరి' దేవతలు

ధర్మపురి,ఫిబ్రవరి24: ధర్మపురిలో సమ్మక్క-సారలమ్మ జాతరకు చివరి రోజైన శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. పూజారి బైరబోయిన వెంకటయ్య సంప్ర దాయ పూజలు నిర్వహించారు. జాతర కమిటీ చైర్మన్ ఒల్లెపు శంకర్‌రాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పెగడపల్లి, ఫిబ్రవరి 24: పెగడపల్లిలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న సమ్మ క్క-సారలమ్మ జాతర శనివారంతో ముగి సంది. సమ్మక్క, సారలమ్మను కోయ పూజారులు ప్రత్యేక పూజల అనంతరం వనానికి తరలించారు. శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో వన దేవతలను దర్శించుకున్నారు. నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

పెగడపల్లి: ఎత్తు బంగారంతో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

డీ-52 ద్వారా నీటిని విడుదల చేయాలి


జగిత్యాల అర్బన్: ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్

- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్

రాయికల్, ఫిబ్రవరి 24 : మేడిపల్లి మండలం తొంబరావుపేట డీ-52 కాలువ వద్ద గల తూము ద్వారా నీటిని విడుదల చేయాలని ఎస్సారెస్పీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శనివారం విన తిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు క్రింద ఉన్న డీ-52 కాలువకు తొంబరావపేట వద్ద ఉన్న తూము ద్వారా రాయికల్ మండలంలోని చెరువులకు నీటి సరఫరా అవుతుందన్నారు. ఈ తూము మూసినందున చెరువులు ఎండి నీటి అవ సరాలకు ఇబ్బందికరంగా ఉందని రైతులు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.

ఆలయాలకు రూ. 2లక్షలు

జగిత్యాల అర్బన్, ఫిబ్రవరి 24 :జగి త్యాల పట్టణంలోని 25వ వార్డులో ఉన్న రెండు లక్ష్మీ నరసింహస్వామి ఆలయాల అభివృద్ధికి జగిత్యాల మున్సిపల్ నుంచి రూ. లక్ష చొప్పున రూ. 2లక్షలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే సంజయ్‌కు మార్ తెలిపారు. శనివారం 25వ వార్డు లోని లక్ష్మీనరసింహస్వామి కల్యాణంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ఆల యాల కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలి పారు. బీఆర్ఎస్ నాయకులు, ఆలయక మిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 24: ధరూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీని యర్ నాయకుడు చొక్కారావు అనారో గ్యంతో బాధపడుతుండగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శని వారం ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు ప్రభాకర్, సత్యనారాయణ రావు ఉన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు


కమలాపూర్ ఫిల్టర్ బెడ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

ధర్మపురి,ఫిబ్రవరి24: వేసవిలో తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మిషన్ భగీరథ ఎస్ఈ రవీందర్ తెలిపారు. ప్రభుత్వ విప్, ధర్మ పురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆదే శాల మేరకు కమలాపూర్ బోలిచెరువు ఆధారంగా నిర్మించిన రక్షిత మంచినీటి పథకాన్ని శనివారం పరిశీలించారు. అనం తరం ధర్మపురిలో విలేకరులతో మాట్లా డారు. రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి ఎద్దడి నివారణకు ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌క మార్ సుల్తానియా వారంలో రెండుసార్లు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తు న్నారని గుర్తుచేశారు. డబ్బా నుంచి మిషన్ భగీరథ నీళ్లతో పాటు ధర్మపురి మండలం కమలాపూర్ బోలిచెరువు ఆధారంగా ధర్మ పురి పట్టణానికి సరిపడా నీరందిస్తున్నామ న్నారు. మిషన్ భగీరథ ఈఈ శేఖర్‌రెడ్డి, డీఈ రోహిత్, ఏఈ రాహుల్, ఇంట్రా ఈఈ సతీశ్, డీఈఈ మురళి ఉన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో రైతులకు లాభాలు

మల్లాపూర్‌లో ఆయిల్‌పామ్ పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి

మల్లాపూర్, ఫిబ్రవరి 24: ఆయిల్‌పామ్ పంటల సాగుతో రైతులు లాభాలు పొంద వచ్చని జిల్లా వ్యవసాయశాఖ అధికారి వాణి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో రైతులు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ పంటలను పరిశీలించి మాట్లాడారు. అంతర పంటలుగా మక్కజొన్న, సోయా బిన్, నువ్వు పంటలను సాగు చేసుకొవ చ్చని తెలిపారు. ఆసక్తి గల రైతులు తమ వ్యవసాయశాఖ అధికారులను సంప్రదిం చాలని కోరారు. అనంతరం మల్లాపూర్, వేంపల్లి, మొగిలిపేట, రాఘవపేట గ్రామా ల్లోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి రికార్డులు, ఎరువుల నిల్వలను పరిశీలించి పలు సూచనలను చేశారు. ఏవో లావణ్య, ఏఈవో గజానంద్, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా సంత్ రవిదాస్ జయంతి

మెట్‌పల్లి,ఫిబ్రవరి 24:మెట్‌పల్లి పట్ట ణంలో మోచీ సంఘం ఆధ్వర్యంలో మోచీల కులదైవం సంత్ రవిదాస్ 647వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. రవిదాస్ చిత్రపటంతో పట్టణం లోని ప్రధాన వీధుల్లో శోభాయాత్ర నిర్వ హించారు. మోచీ సంఘం అధ్యక్షుడు భూమయ్య, దశరథం, రాజేశ్వర్, రాము, చందు, శ్రీనివాస్, అంజయ్య, నారా యణ, సాయిలు పాల్గొన్నారు.

కోరుట్ల, ఫిబ్రవరి 24: గురు సంత్ రవి దాస్ 647వ జయంతి వేడుకలను పట్ట ణంలోని మోచీ సంఘ భవనంలో శని వారం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షుడు రాయబోస్, కోశా ధికారి సాయికృష్ణ, సహాయ కార్యదర్శి రమేశ్, సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

కోరుట్ల, ఫిబ్రవరి 24: పట్టణంలోని కల్లూరు రోడ్డు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని విద్యుత్ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టౌన్ - 5 ఫీడర్ పరిధిలోని భీమునిదుబ్బ, హజీపురా , సాయి రాంపురా , సాయిబాబా మందిరం, మాదా పూర్, వెంకట సాయినగర్, పాలిటెక్నిక్ కళా శాల ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సర ఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

కోరుట్లలో 'పది' పరీక్ష కేంద్రాలు

కోరుట్ల, ఫిబ్రవరి 24: మార్చి 18 నుంచి 30 వరకు పదో తరగతి పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో కోరుట్లలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల , గౌతమ్ మోడల్ స్కూల్ , జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల , గౌతమ్ హైస్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేరళ హైస్కూల్, ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జడ్పీహెచ్ఎస్ మాదాపూర్‌లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసి నట్లు ఎంఈవో గంగుల నరేశం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, అడిషనల్ డిపా ర్ట్‌మెంటల్ అధికారులు, వెహికల్ ఇన్‌చార్జిలు, కస్టోడియన్లను నియమించినట్లు తెలిపారు.

నేడు విజయ సంకల్పయాత్ర

ధర్మపురి, ఫిబ్రవరి 24:బీజేపీ విజయ సంక ల్పయాత్ర ఆదివారం ధర్మపురికి చేరుకోనున్న దని బీజేపీ నాయకుడు బండారు లక్ష్మణ్ తెలి పారు. ఆదివారం సాయంత్రం 6గంటలకు ధర్మపురిలోని నంది చౌక్ వద్ద సభా కార్య క్రమం ఉంటుందని, ముఖ్య అతిథులుగా నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి సోగాల కుమార్ పాల్గొంటారన్నారు.

పల్స్ పోలియోపై సమీక్ష

పెగడపల్లి, ఫిబ్రవరి 24: మండలంలో మార్చి 3న నిర్వహించే పోలియో చుక్కల కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో పల్స్ పోలియోపై సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండల వైద్యాధికారి నరేశ్, విద్యుత్ ఏఈ శ్రీనివాస్, సూపరింటెండెంట్ చక్రధర్, సీనియర్ అసి స్టెంట్లు ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, ఐసీడీ ఎస్, హెల్త్ సూపర్‌వైజర్లు మహేశ్వరి, సుభద్ర, శ్రీనివాస్ పాల్గొన్నారు.

డీటీ బాధ్యతల స్వీకరణ

పెగడపల్లి, ఫిబ్రవరి 24: పెగడపల్లి డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఇక్కడ పని చేసిన డీటీ విష్ణువర్ధన్ నిజమాబాద్ జిల్లా బోధన్‌కు బదిలీ కాగా, అక్కడ పని చేస్తున్న రాజశేఖర్ బదిలీపై ఇక్కడకు వచ్చారు. రెవెన్యూ అధికా రులు ఆంజనేయులు, శ్రీనివాస్, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

మున్సిపల్ బడ్జెట్ రూ.15.96 కోట్లు

రాయికల్, ఫిబ్రవరి 24 : రాయికల్ మున్సి పల్ బడ్జెట్ సమావేశాన్ని చైర్మన్ హన్మాండ్లు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. 2024-25 వార్షిక బడ్జెట్‌ను రూ.15.96 కోట్లు ప్రతి పాదించగా కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదిం చారు. అనంతరం కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, మేనేజర్ ప్రకాశ్‌ను మున్సిపల్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు సత్కరించారు. వైస్ చైర్‌పర్సన్ రమా దేవి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జిల్లా సంక్షేమ అధికారికి సన్మానం

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 24 : జిల్లా సంక్షేమ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వాణిశ్రీని టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోగ శశిధర్, నాగేందర్‌రెడ్డి శనివారం సత్కరిం చారు. తెలిపారు. ఇక్కడ మధుకర్, అయూబ్, మమత, రాజశ్రీ, శైలజ, పవిత్ర, సుధారాణి, జానకి, కవిత, సువర్ణ, భాగ్యలక్ష్మి, జ్యోతి, ఉమమహేశ్వరి, సుభద్ర, పద్మావతి, లావణ్య, రాధ, అరుణ, లత, రాధిక, ప్రేమలత, శోభా రాణి, హేమలత, నీలిమ పాల్గొన్నారు.

'వీరబ్రహ్మేంద్రస్వామి' వార్షికోత్సవం

కోరుట్ల, ఫిబ్రవరి 24: పట్టణంలోని వీరబ్ర హ్మేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని శని వారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా అర్చకులు స్వామివారి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

మెట్‌పల్లి, ఫిబ్రవరి 24: నూతనంగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ మోహన్‌ను బీసీ సంఘం, స్వర్ణకార వర్తక సంఘం నాయకులు శనివారం సత్కరించారు. నాయకులు కృష్ణమాచారి, రమేశ్, మారుతి, సంతోష్, భూమయ్య, విద్యాసాగర్, మహేశ్, నితిన్, చిన్నరాజు, రఘుగౌడ్, వంశీ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 23: కొండ్రికర్ల, ఆరపేట గ్రామాల్లో సంకరజాతి పశువులకు మండల పశువైద్యాధికారి మనీషా పటేల్ శని వారం థైలేరియా నివారణ టీకాలను వేశారు. పశువైద్య సిబ్బంది మురళి, రమ, చిరంజన్, దిలీప్, పాడి రైతులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి కల్యాణం

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 24: అంబారిపేట్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి కల్యాణ వేడుకలను వైభవంగా నిర్వహించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్-రాధిక దంపతులు, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ దంపతులు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొన్నారు.

వెంకన్న జాతర

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 24 : మండలంలోని గుమ్లాపూర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జాతర, సంగెం శ్రీతారామ ఆలయంలో స్వామి రథోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

FLAT FOR SALE
★ప్రజ్ఞాపూర్ కరీంనగర్ హైవే ప్రక్కన తక్కువ బడ్జెట్‌లో Luxury అపార్ట్‌మెంట్‌లో Flats కలవు. Sft. 1010, బ్యాంకు లోన్ కలదు. రెడీ టు ఆక్యుపై. Ph: 9396910449.
NT-536

ప్లాట్లు కొనబడును
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును
★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

పాస్‌పోర్ట్ పోయినది
★బుక్క సతీష్ S/o. కిషన్ ఇంటి నెం. 6-57, గ్రా॥ అడ్డబోరుతండా, రుద్రంగి మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా నాయిక్క పాస్‌పోర్ట్ నెం. Y6573591 గలది. అడ్డబోరుతండా నుండి వీర్నపల్లికి ప్రయాణం చేస్తుండగా పోయింది. దొరికిన వారు సంప్ర॥ సెల్: 7893297439.
NTK-317478

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

CHANGE OF NAME
★I, PADIGELA SOUJANYA, W/o. Padigela Shankar Reddy, R/o. 2-84/2, Gullapeta, Jagityal, TS. Changed after Divorced My Name as KONGARI SOUJANYA, D/o. Konagari Mohan Reddy.
NT-311953
★I, MANDA DHANA LAXMI, R/o. 7-73/3, Allipur, Raikal, Jagityal, TS. Changed My Name as MANDA PADMA, W/o. Manda Laxma Reddy.
NT-311953

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

భవన నిర్మాణాలను వేగవంతం చేయాలి

భవన నిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టర్

జగిత్యాల, ఫిబ్రవరి 24 : మెడికల్ కాలేజీ, వసతి గృహాల నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల, బాలుర, బాలి కల వసతి గృహాల భవనాన్ని పరిశీలించి త్వరి తగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికా రులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఇక్కడ ఇన్‌చార్జి ఆర్డీవో శ్రీనివాస రావు, మున్సిపల్ కమిషనర్ అనిల్‌బాబు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో చేర్చాలి

అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబి తాలో నమోదు చేయించాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచించారు. శనివారం కలె క్టరేట్ సమావేశ మందిరంలో క్యాంపస్ అంబాసిడర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరి పేరును ఓటరుగా నమోదు చేయించాల న్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అంబాసిడర్ల కృషితో 3.85 శాతం వరకు యువత పేర్లు నమోదు చేశారని, ప్రస్తుతం 4 శాతం వరకు తీసుకురావాలని ఆదేశించారు. ఇక్కడ అద నపు కలెక్టర్ లత ఇన్‌చార్జి ఆర్డీవో శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ఎన్నికలు సజావుగా నడిచే విధంగా చూడాలన్నారు. స్వీప్ నోడల్ అధికారి లక్ష్మీనారాయణ జిల్లాలోని 28 డిగ్రీ, 75 జూనియర్ కళాశాలలు, 6 ప్రొఫెషనల్ కళాశాలల్లో అంబాసిడర్లను నియమించి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగా హన కల్పించారు. మెంటర్లు, కళాశాలల అంబాసిడర్లు పాల్గొన్నారు.

కొండగట్టు ఆలయంలో గిరి ప్రదక్షిణ

కొండగట్టు చుట్టూ గిరి ప్రదక్షిణ చేస్తున్న అంజన్న భక్తులు

మల్యాల, ఫిబ్రవరి 24 : మాఘ పౌర్ణమిని పురస్కరించుకుని చిలుకూరు వేంకటేశ్వర స్వామి ఆలయ పూజారి ఆత్మారాం సురేశ్ మహరాజ్ నేతృత్వంలో శనివారం కొండ గట్టు శ్రీ ఆంజనేయస్వామి కొండచుట్టూ గిరి ప్రదక్షిణ చేపట్టారు. కొండగట్టు దిగువన గల ఆంజనేయస్వామి విగ్రహం నుంచి ప్రారంభ మైన గిరిప్రదక్షిణ దొంగలమర్రి, నాచుపల్లి క్రాస్‌రోడ్, డబ్బుతిమ్మయ్యపల్లి, రాంసాగర్, మద్దుట్ల, రామన్నపేట, నూకపల్లి, మల్యాల ఎక్స్‌రోడ్‌ల మీదుగా 25 కిలోమీటర్ల మేర సాగి కొండగట్టుకు చేరుకుంది.

కొండగట్టులో సెషన్స్ జడ్జి పూజలు

కొండగట్టు శ్రీఆంజనేయస్వామి సన్నిధా నంలో జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి నీలిమ శనివారం పూజలు చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రాకార మండపంలో సత్క రించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆశీర్వచనానికి వేదపండితుల డుమ్మా

కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధా నంలో రూ. 400 టికెట్ కొనుగోలు చేసిన భక్తులకు కండువా, 2 కనుములతో పాటూ లడ్డూలను అందజేసి వేదాశీర్వచనం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమం లోనే హైదరాబాద్‌కు చెందిన ఓ భక్త దంప తులు బుకింగ్ కౌంటర్‌లో రూ.400 టికెట్ కొనుగోలు చేసి స్వామివారి దర్శనం చేసుకు న్నారు. వేద ఆశీర్వచనానికి ఆలయ ప్రాకార మండపంలో గంటకు పైగా వేచి ఉన్నారు. వేదపండితుడు డ్యూటీకి రాలేదని తెలిసిన భక్తులు ఆలయ ఇన్‌స్పెక్టర్ దృష్టికి తీసుకు పోగా, ఆలయ అర్చకుడి చేత ఆశీర్వచనం చేయించారు. వేద ఆశీర్వచనానికి వేదపండి తుడు డుమ్మా కొట్టిన విషయం ఉన్నతాధికా రులకు తెలియజేస్తామని ఆలయ ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు.

ప్రాథమిక విద్యార్థులకు ప్రతిభా పోటీలు

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న చిన్నారులు

రాయికల్, ఫిబ్రవరి 24 : అల్లీపూర్ గడి కోట ప్రాథమిక పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమంలో భాగంగా విద్యార్థు లకు ప్రతిభా పోటీలు నిర్వహించారు. విద్యా ర్థులు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో వివిధ రకాల వస్తువులను తయారు చేశారు. అనంతరం క్విజ్ పోటీలు, సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు. ఇక్కడ హెచ్ఎం కస్తూరి భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు హరిప్ర సాద్, రవీందర్, ప్రసన్నలక్ష్మి, గంగాధర్, జగన్, జ్యోత్స్న, అంగనావాడీ టీచర్లు శారద, మేఘమాల, రజిత పాల్గొన్నారు.

జీవో 317 సవరణపై హర్షం

జగిత్యాల/ జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 24 : జీవో 317ను సవరిస్తూ ప్రభుత్వం శని వారం జీవో 292 జారీ చేయడంపై పీఆర్ టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అమ ర్నాథ్‌రెడ్డి, ఆనందరావు, ఎస్‌టీయూ జి